


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు 08





## అత్యుత్తమ ఆహారం శిశువులకు తల్లిపాలు

**- ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నిర్మల్ ప్రతినిధి,ఆగస్టు20,సూర్య మేజర్ న్యూస్ :**

శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ( మిగితా...2లో )

### విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న

## సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

2 లో

- 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు
- సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు
- విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శుద్ధమైన త్రాగునీరు
- నాణ్యమైన ఆహారాన్ని అందించి చదువుకునేందుకు తోడ్పాటు
- రాష్ట్ర ఆబ్కారీ మద్య నిషేధ,పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



### గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకుండా

## బందోబస్తు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

గత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు,గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులోగల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ రఫతుల్లా, సి.ఐ.ప్రమోద్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో



బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. (మిగితా..2లో )

## వర్షాలతో పైకి

### ఉబికి వస్తున్న భూగర్భ జలాలు

**- ఇది గంగా కాదు బోర్ నుండి ప్రవహిస్తున్న జలపాతం**



**ఇచ్చోడ , ఆగస్టు20,సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పైకి వస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని మాదాపూర్ గ్రామంలో వ్యవసాయ బోర్ నుండి కాలువగా జల జల నీళ్ళు పారుతున్నాయి. ఇచ్చోడ మండల కేంద్రం నుండి సిరికొండ మండల కేంద్రానికి వెళ్ళే రోడ్డు పక్కన గల మాదాపూర్ గ్రామానికి చెందిన కొమరయ్య వ్యవసాయ భూమిలో గతంలో బోర్ వేసారు. ప్రతి ఏటా వర్ష కాలంలో ఈ బోర్ నుండి భూ గర్భ జలాలు పైకి వచ్చి ఉబ్బి నీళ్ళు వస్తుంటాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల బోర్ నుండి నీళ్ళు ఉబ్బి ప్రవహిస్తున్నాయి.గత ఏడాది వర్ష కాలంలో మాదాపూర్ గ్రామంలో రెండు రోజుల విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ బోర్ నుండి వర్ష కాలంలో ఈ లాగానే నీళ్ళు పైకి రావడంతో, గ్రామ ప్రజలు ఈ బోర్ నుండి నీళ్ళు తీసుకొని వెళ్ళారు.ఈ బోర్ లేకుంటే తాము ఎన్నో ఇబ్బందులు పడే వారమని గ్రామస్తులు సూర్య రిపోర్టర్‌తో వెలి బుచ్చారు. ప్రతి ఏటా ఈ బోర్ ఈ లాగే నీళ్ళు పడుతుంటాయి పేర్కోన్నారు.

### గణేష్ ఉత్సవాలు శాంతియుత

## వాతావరణంలో జరగాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,ఆగస్టు20,సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.

### వరద నష్టాల నివారణకు

## చర్యలు తీసుకుంటాం

**- రాష్ట్ర ఆబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జరిగిన వరద నష్టాల నివారణకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆబ్కారీ మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, కాగజ్ నగర్ అటవీ డివిజన్ అధికారి సుశాంత్, జి. సి. ఓ. కొట్నాక తిరుపతి లతో కలిసి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో వరదల వల్ల జరిగిన నష్టాల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...3లో )

### వరద కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు

## త్వరగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్



కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం పరిధిలో గల బూరుగుపల్లి నుండి దాంపూర్ కు వెళ్లే దారిలో గర్రెపల్లి సమీపంలో దెబ్బతిన్న రహదారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, ఉపతహసిల్దార్ అంజమ్మ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను పరిశీలించి పనులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. (మిగితా..3లో )

# విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**- 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపె - సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు**

**- విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శుద్ధమైన త్రాగునీరు- నాణ్యమైన ఆహారాన్ని అందించి చదువుకునేందుకు తోడ్పాటు**

**- రాష్ట్ర ఆబ్కారీ మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యారంగ బలోపేతం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఆబ్కారీ మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం రాత్రి జిల్లాలో జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గల ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో రాత్రి బస చేసి బుధవారం ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. వసతి గృహం వంటశాల, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల వసతిగృహ పరిసరాలను పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు



మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహాలలో పేద విద్యార్థులే వసతి పొందుతున్నారని,రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబాల పిల్లలు సంక్షేమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్నారని, ఈ క్రమంలో వారికి కనీస మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన ఆహారాన్ని అందించి చదువుకునేందుకు తోడ్పాటు అందించాలనితెలిపారు.విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల, వసతి గృహంలో వారికి అందుతున్న ఆహారం,వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొంతమంది విద్యార్థులను విషయ పరిజ్ఞానంపై ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, వసతి గృహాల్లో సౌకర్యాలను మెరుగుపరిచి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని తెలిపారు. విద్యా విధానం, బోధన పద్ధతులు మార్చాల్సిన అవసరం ఉందని, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

మొదటి పేజీ తరువాయి...

కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అత్యుత్తమ ఆహారం శిశువులకు తల్లిపాలు

**- ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా



ఆరోగ్యప్రయోజనాలుకలుగుతాయని, రక్తహీనత,రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు.ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్,ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్అండ్‌హెచ్ఓ డా.రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవలకు నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మండల తహసిల్దార్, సి.ఐ.,ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్‌లతో కలిసి మాత శిశు ఆసుపత్రిలో వార్డులు,మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.



వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,సి.సి.కెమెరాల ద్వారా పర్యవేక్షించి అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి,పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు.పనులు వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగుంట చెరువుకు గండి కొట్టిన తిరుమల వెంచర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**- ఎంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్.**

**బెల్లంపల్లి, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలం,కన్నల,గ్రామపంచాయతీ, పరిధిలో దాదాపు 6,దశాబ్దాలకు పూర్వం నుండి 50,60, ఎకరాలకు పైగా పొలాలు ఉండేటివి, మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారు మేతకు వెళ్లిన పశువులు,మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేది. ఇంతే కాకుండా ఈ చెరువు కట్ట వెంట 20,30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవి.ఈ చెట్లను కూకటి వేళ్ళతో పీకేశారు,




ఇటువంటి చెరువును తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020,,2021, కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జేసిబి లు పెట్టి కూల్చి గండి కొట్టడమే కాకుండా, చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారు. మత్స్యకారులు, గీత కార్మికులు, గ్రామ రైతులు, రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదు. ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు. వ్యాపారి ఈ చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రాలోభ పెట్టి కొనేశారు.గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వారు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లొంగిపోయారని అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం అనేది వారి లొంగుబాటును తెలియజేస్తున్నది.ఎర్ర గుంట చెరువు మత్తడి ధ్వంసం, కట్ట ధ్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసంనికి, చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ తరుపున సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ టీవీ ఆపరేటర్లు జాగ్రత్తలు పాటించాలి

**నస్పూర్, సూర్య మేజర్ న్యూస్:**

ఇంటర్నెట్, కేబుల్ టీవీ ఆపరేటర్లు, జాగ్రత్తలు పాటించాలని నస్పూర్ ఏఈ రామచందర్ బుధవారం అన్నారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదాల నేపథ్యంలో, ప్రభుత్వ ఆదేశాల మేరకు నస్పూర్ మండలంలోని కరెంట్ పోల్స్ కు కట్టిన కేబుల్ టీవీ, ఇంటర్నెట్ కేబుల్ లను తొలగించినారు. ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ఇంటర్నెట్, కేబుల్ నెట్వర్క్, మరే ఇతర నెట్వర్క్ సంబంధించిన వారు కేబులను, కరెంట్ ఫోన్ లకు ఇష్ట రీతిలో



కట్టరాదని, విద్యుత్ సరఫరాకు ఇబ్బందికి లేకుండా, తగిన పద్ధతిలో కట్టుకోవాలని ఏఈ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ పాపాలాల్ ,లైన్ ఇన్స్పెక్టర్ ధరణి రమేష్, లైన్మెన్ సతీష్ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 21 ఆగస్టు 2025



## వరద కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్



ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజా రక్షణ దిశగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు, ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జూనియర్ కళాశాల వరకు నవీకరించిన నేపథ్యంలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరద నష్టాల నివారణకు చర్యలు తీసుకుంటాం

**- రాష్ట్ర ఆబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన వరద నష్టాల నివారణపై అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైనందున వాగులు, ఒర్రెలు, నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాలు జలమయం అయ్యాయని, పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖల పరిధిలోని రహదారులు, కల్వర్టులు, వంతెనలు, లో లెవెల్ వంతెనల వద్ద అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడం కారణంగా ప్రజానీకానికి కొంత ఇబ్బంది జరిగిందని తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో దాదాపుగా ప్రాథమిక అంచనా ప్రకారం 6 వేల 4503 ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలకు నష్టం జరిగిందని, సుమారు 3 వేల 100 మంది రైతులు పంటలను నష్టపోయారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన పంట నష్టం, రైతుల వివరాలు నమోదు చేసి పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించాలని, సర్వే ప్రక్రియలు ఎలాంటి పొరపాటు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో పశు నష్టం, మేకలు, గొర్రెలు చనిపోవడం జరిగిందని, పశు వైద్యాధికారులు వాటి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని రహదారులు కొంతమేర ధ్వంసం కావడం, అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయిన చోట త్వరగా మరమ్మత్తులు చేపట్టి రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు, గోడల వివరాలను అందించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి వరద ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజానీకం చాలా



ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. జిల్లాలోని సిర్పూర్- టి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడి విద్యార్థులను ఇతర గురుకుల పాఠశాలలకు తరలించడం ద్వారా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, సిర్పూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ శాఖ అడ్డు పడుతుందని, ఇండ్ల నిర్మాణాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులుగా కురిసిన భారీ వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి



ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పంట నష్టం, రహదారులు, వంతెనలు, కల్వర్టుల మరమ్మత్తుల కొరకు అంచనాలు రూపొందించి త్వరగా మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. వరద పరిస్థితులలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని, ప్రజల తక్షణ సహాయం కోసం జిల్లా కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండడం జరిగిందని తెలిపారు.

ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇన్చార్జ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా జిల్లాకు వచ్చినందున అభినందనలు తెలుపుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని వట్టి వాగు, కొమురం భీం ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వట్టి వాగు కాలువలకు గండిపడి



రైతుల చేనులలో నీరు రావడంతో పత్తి పంట నష్టపోయారని, రైతులను ఆదుకోవాలని తెలిపారు.అంతకు ముందు ఆసిఫాబాద్ మండలం రాజురా గ్రామానికి వెళ్లే రహదారిలో లెవెల్ వంతెనను మంత్రి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆసిఫాబాద్ మండలం మాలన్ గొంది గ్రామానికి చెందిన సిడాం గంగు కు చెందిన మేకలు వర్షాల కారణంగా మృత్యువాత పడటంతో 1 లక్ష 50 వేల రూపాయల పరిహారం ప్రొసీడింగును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పంచాయితీ రాజ్ ఈ ఈ కృష్ణ, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంటకు బీమా ఉంటేనే రైతుకు ధీమా ఉంటుంది

**- పరామర్శలు కాదు రైతులకు భరోసా కల్పించాలి - ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమాగా వ్యవసాయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి విపత్కర సమయాల్లో పాలకుల పరామర్శ కాకుండా మానవతా దృక్పథంతో రైతులకు భరోసా కల్పించాలని ఆయన వెల్లడించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను విస్తృతంగా పరిశీలించిన ఆయన అనంతరం బుధవారం మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 10,000 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీలో అందించాలని సూచించారు. అదేవిధంగా కోతకు గురైన భూములను చదును చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ను అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడకుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు.




ఇప్పటికే రైతులు 70 నుండి 80 శాతం వరకు పెట్టుబడులు పెట్టారని, సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టాలని అన్నారు ఈ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు బ్రహ్మానంద్,జోగు రవి లాలామున్నా,ఆకుల ప్రవీణ్,దినేష్ మాటోలియా,సంతోష్ రాకేష్.దయాకర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

**శ్రీరాంపూర్, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ కాలనీలోని సివిల్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సివిల్, సెక్యూరిటీ విభాగ ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు సివిల్, సెక్యూరిటీ విభాగాలకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశము నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశములో సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితి భవిష్యత్ ప్రణాళికలను ఉద్యోగులందరికీ వివరించడం జరుగుతుందని, అలాగే సింగరేణి సంస్థలో సివిల్ విభాగ ఉద్యోగుల కృషి చాలా ముఖ్యమైనదని, శ్రీరాంపూర్ ఏరియాలోని క్వార్టర్స్ ను నిర్మించి వాటి పరిరక్షణలో సివిల్ ఉద్యోగుల పాత్ర ముఖ్యమైనదని, అలాగే సంస్థ ఆస్తులను కాపాడడంలో సెక్యూరిటీ విభాగ ఉద్యోగులు తమ వంతు కృషి చేస్తున్నారని తెలియజేశారు.ఇదే స్ఫూర్తితో ముందు కూడా




పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్మెంటల్ కన్వీనర్ ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్ రెడ్డి, రాజన్న, వి దేవేందర్ రెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ, భరత్ భూషణ్, ఇన్స్పెక్టర్ జి రామ్ రెడ్డి, పిట్ సెక్రటరీలు నాగేశ్వర్ రావు, మల్లిఖార్జున్, సివిల్ ఉద్యోగులు, సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి .. ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బేల, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బెదోడ,కోబ్డూర్,గ్రామాల్లో ఇటీవల భారీ వర్షాలకు ముంపుకు గురైన



పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఐదు మండలాలలో తీవ్రంగా నష్టం వాటిలిందన్నారు.భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. పది వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినందని,ఈ నగదుతో రైతులకు ఏమీకాదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. పది వేలతోపాటు, విత్తనాలను సబ్సిడీ ద్వారా ఇవ్వాలని, కోతకు గురైన భూములను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అనుసంధానం చేయాలన్నారు.రైతులెవరు అదేర్యపడవద్దని, నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు వట్టిపెల్లి ఇంద్రశేఖర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ ఠాక్రే,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బర్కాడే రాము, దత్తా నిక్కం,పాత్ రాజ్ నవీన్,సందీప్ ఠాక్రే ,ప్రదీప్ ఖోడే రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్,స్టడీ మెటీరియల్ పంపిణీ

**బోథ్: ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ మండల కేంద్రానికి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ సామాజిక సేవలో భాగంగా బోథ్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లోని 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై సాయి మాట్లాడుతూ తల్లి



పేరు మీద మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి సేవలు చేయడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి నవోదయ, ఆదర్శ,గురుకులలో సీటు సాధించాలని కోరారు. అనంతరం సొసైటీ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఏ అవసరం ఉన్న తమకు తెలపాలని సూచించారు. మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదివే విద్యార్థులకి నవోదయ,ఆదర్శ, గురుకుల సీటు సంపాదిస్తే విద్యార్థికి 1000 రూపాయలు అందిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాద్యాయురాలు రజిత,ఉపాధ్యాయులు బైరీ సతీష్ కుమార్,నవ్యశ్రీ,అనసూయ, సవిత,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కడేరుగుల రాజశేఖర్,చవాన్ గజ్జు,వినీల్,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## లోలెవల్ వంతెనకు మరమ్మతులు

**వాంకిడి ఆగస్టు 20,సూర్య మేజర్ న్యూస్ :**


మండలంలోని ఖమాన గ్రామంలో గల లోలెవల్ వంతెనకు బుధవారం గ్రామస్తులు మరమ్మతులు చేయించారు. ఇటీవల కురిసిన వర్షానికి వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. దీంతో అఖిల గాండ్ల కుల గ్రామ అధ్యక్షుడు లోబడె పెంటు, బిజేపి మండల అధ్యక్షుడు చీదర్ల నరేష్లు వారి స్వంత డబ్బులు వెచ్చించి జేసీబి ద్వారా మరమ్మతులు చేయించారు. నాలుగు రోజుల నుంచి ఉన్న ఈ సమస్యను గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వారు తెలిపారు. ప్రభుత్వం నుంచి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయినా నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రతీ సంవత్సరం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి హైలెవెల్ వంతెన నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# వరద పరిస్థితి పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్: ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంప్, సానిటేశన్, తదితర వాటి పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ను కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారు.గత కొద్ది రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో వరదలు ఏర్పడి నష్టాలు సంభవించాయి. ఈ నేపథ్యంలో వరద నష్టాల సర్వే అంచనాల పై సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలికాన్ఫరెన్స్లో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, అదనపు కలెక్టర్, ఆర్డీఓ, సంబంధిత జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సర్వే నిర్వహించి అంచనాలు తయారు చేయాలనీ,పునరుద్ధరణ



చర్యలు, అవసరమైన సహాయం అందించడం పై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అలాగే, సౌర విద్యుత్ స్థాపన కోసం జిల్లాలోని ప్రభుత్వ భవనాల సర్వే పై కూడా సమీక్ష నిర్వహించి, అనుసరించాల్సిన పద్ధతుల గురించి సూచనలు ఇచ్చారు.అధికారులు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను,రోడ్లు, తదితర వాటి అంచనాలను వేగవంతంగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. సంబంధిత అధికారులు సర్వే నిర్వహించేటప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు శాశ్వత పరిష్కారానికి మండల, జీపీల వారిగా సర్వే చేసి నివేదికలు సమర్పించాలని,విద్యుత్, ఇళ్లలోకి నీరు చేరడం ప్రతీ సారి వర్షాలు పడినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంటుందని,దీనికి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.మున్సిపల్, ఇరిగేషన్, తదితర సంబంధిత సిబ్బంది నిర్వహించిన సర్వే అనంతరం సూపర్ చెక్ చేయాలనీ అధికారులను ఆదేశించారు.

## సుంగాపూర్లో నీటి ట్యాంకును ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, (నార్నూర్ ),సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలంలోని సుంగాపూర్లో తాగునీటి సమస్య పరిష్కారం అయినందున గ్రామస్తులు ఆనందం గ్రామాల్లో పండుగా వాతావరణం



నెలకొంది.సుంగాపూర్లో గత కొన్నేళ్లుగా గ్రామస్తులు నీటి ఎద్దడి సమస్యతో బాధపడుతున్న సందర్భంగా శాశ్వత పరిష్కారం కొరకు బావి నుండి పైపులు వేసి గ్రామంలో రెండు నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని బుదవారం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ప్రారంభించారు .ఈ సమస్య పరిష్కారానికి కలెక్టరేట్, ఐటిడిఎ నిధులు మంజూరు, అటవీ శాఖ అధికారి సహాయ సహకారాలు తో ఫాస్టెస్ట్ పర్మిషన్ రావడం, గ్రామస్తులు సహకారం , సమిష్టి సమన్వయం తో ఈ సమస్యను పరిష్కరించుకున్నామని తెలిపారు..ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించేందుకు అందరూ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు.తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారికి ఐటిడిఏ తరపున పాల డబ్బాలు , తదితర అందించడం జరుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, దుర్గుపటేల్, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తా - గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

**బోథ్,ఆగస్టు 20,సూర్య మేజర్ న్యూస్:** చదువులో రాణించి వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఉద్యోగుల ఖిల్లాగా పేరున్న సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య పేర్కొన్నారు.బుధవారం సోనాల మండల కేంద్రంలో ఏఐసీసీ విచారణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనాలలో గ్రంథాలయ నిర్మాణానికి స్థలం ఉందని గ్రామస్తులు తెలపడంతో తాను గ్రంథాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు.పేద విద్యార్థులకు ఎంతగానో ఉపకరించే విధంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## దూషించిన ఎలక్ట్రికల్ ఫోర్మెన్ పై ఏసీపీ కి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఫిర్యాదు

**బెల్లంపల్లి, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్:** ఆకారణంగా తనను చెప్పరాని బూతులు తిట్టి దుర్భాష లాడిన ఎలక్ట్రికల్ ఫోర్మెన్ పిల్లి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్కు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుజ్జ రవి ఫిర్యాదు చేశారు. కాలనీలో వీధిలైట్ల నిర్వహణపై ఫోర్మెన్ నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని,సింగరేణి కార్మికులు చీకట్లో ఉంటున్నారని తాను ప్రశ్నించి,ఎమ్మెల్యేకు ఈ విషయాన్ని చెప్పడంతో ఫోర్ మెన్ తనపై కక్ష పెట్టుకున్నాడని ఫిర్యాదులో తెలిపాడు.బుదవారం తనను బెల్లంపల్లిలోని పాతవర్క్షాప్వద్దకు పిలిపించి పిల్లి శ్రీనివాస్ దుర్భాషలాడినట్లు రవి పేర్కొన్నారు. ఆయన పై చట్టపరమైన చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాలని మాజీ కౌన్సిలర్ కోరారు.

## గణేష్ నవరాత్రులు సామరస్యంగా జరుపుకోవాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్:**గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు సామరస్యంగా జరుపుకోవాలని బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హానూక్ కోరారు.బుదవారం పట్టణంలోని టూ టౌన్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ఆద్వర్యంలో పోలీసుస్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. హిందువులు,ముస్లింలుఈ పండుగను కులమతాలకతీతంగా జరుపుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు.నిమజ్జనంరోజున సమయానుకూలంగా ప్రజలు వినాయక మంటపాల వారు మితిమీరిన సమయం తీసుకోరాదని,మద్యం సేవించి డ్యాన్సులు చేస్తూ కాలయాపన చేసే వారిపై,సౌండ్ విపరీతంగా పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు గ్రహించి పోలీసుశాఖకు సహకరించాలన్నారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై పంచాయతీ కార్యదర్శులదే పూర్తి బాధ్యత - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. - సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు.

**బెల్లంపల్లి, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున జిల్లాలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు సూసించారు. పారిశుధ్య సమస్య, నర్సరీల్లో మొక్కల పెంపకం, రానున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా చాయతీల్లో ఓటర్ల జాబితాల తయారీ పై బుదవారం బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీపీవో పాల్గొని మాట్లాడారు. పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. గ్రామాల్లో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు ఉన్న చోట ఆయిల్ బాల్స్ వదిలి పెట్టాలన్నారు. దోమల నివారణ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు ఆయన తెలిపారు. గ్రామాల్లో సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయించాలని కోరారు. గ్రామాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలు. నాలుగు రోజుల్లో సిద్ధం చేయాలని అధికారులను డీపీవో ఆదేశించారు. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో 306 గ్రామ పంచాయతీలు, 2680 వార్డులు, దాదాపు 3.76 లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్య పై ఎప్పటికప్పుడు మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని సూసించారు. నర్సరీల్లో మొక్కల పెంపకం, నాటిన మొక్కల సంరక్షణ చూడాలని ఈజీఎస్ అధికారులను, సిబ్బందిని కోరారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి మహేందర్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఈ జీ ఎస్ ఏపీవో ఎస్తేర్ డేవిడ్, ఈసీ అనీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఏరియాలో మల్టీ డిపార్ట్ మెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు

**మందమర్రి, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్ లలో బుధవారం ఉద్యోగులతో కలిసి సింగరేణి ఏరియా అధికారులు మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహించారు. సింగరేణి సంస్థ సి&ఎం.డీ బలరాం ఆదేశానుసారం ఏరియ ఇన్చార్జి జనరల్ మేనేజర్, కమిటీ చైర్మన్ విజయ ప్రసాద్, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీ.జీ.ఎం (ఎఫ్&ఏ), ఎస్.ఈ ఐఈడి కే కిరణ్ కుమార్ లు పాల్గొని కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్ మొదటి షిఫ్ట్ లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఉపరితల గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమం, ఆర్థిక విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత



పెరుగుతుందని, అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ మందమర్రి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం (ఎఫ్&ఏ), ఎస్.ఈ ఐఈడి కే కిరణ్ కుమార్, గ్రూపు ఇంజనీర్ రాంప్రసాద్, గని మేనేజర్ శంభూనాథ్ పాండే, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారిని రవళి, ఏరియా వర్క్ షాప్ లో వర్క్ షాప్ ఇన్చార్జ్ డి.జి.ఎం(ఈ&ఎం ) ధూప్ సింగ్, ఈ.ఈ డి సదానందం, ఈ.ఈ శంకర్ మూర్తి, (ఈ.ఈ)శశిధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం
### - జిల్లా క్షయ నివారణాధికారి డా సుధాకర్ నాయక్

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

సత్వర వ్యాధి నిర్ధానే క్షయ వ్యాధి నిర్మూలనకు మార్గమని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి సుధాకర్ నాయక్ అనారు.బుధవారం భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనకపూరు లోని ఆరోగ్య ఆయుషమాన శిబిరం నిర్వహించారు. అట్టి శిబిర పర్యవేక్షణకు వచ్చిన జిల్లా క్షయ నివారణ అధికారి డా. సుధాకర్ నాయక్ అక్కడ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి



తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుంది,ఈ శిబిరంలో బిపి,షుగర్, హెచ్ ఐ వి హెపటైటిస్ బి సి ,టి.బి.పరీక్షలు నిర్వహించారు,ఈ శిబిరంలో డా.ఇ .అనిల్ కుమార్, డా. జూబేయర్ పంచాయతీ కార్యదర్శి శ్వేత, మా జీ ఎం పి పి నర్సింగరావు, సి హెచ్ ఓ పుట్ట సత్తయ్య, రామీడి జలపతి, టిబి సూపర్ వైజర్ శశికాంత్, సూపర్వైజర్ ఇందిర, ఎం ల్ హెచ్ పి ప్రవళిక,శిరీష,అనూష,ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత,ఆర్బిఎస్కే సిబ్బంది, ఏ ఎన్ ఎం స్వప్న, సంతోషమ్మ,సుగుణ,రేణుక, మనోహరి, ల్యాబ్ టెక్నిసియన్లు మల్లక్క,ఆలేక్య, ఐ సి టి సి డి ఈ ఓరేస్మా,ఏ ఎస్ హెచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## వేరువేరు కేసుల్లో ఇద్దరి అరెస్టు రిమాండ్.

**నేరడిగొండ,ఆగస్టు20,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని నేరడిగొండ పోలీస్ స్టేషన్లో వేర్వేరు కేసుల్లో ఇద్దరు అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. పోలీస్ వివరాల ప్రకారం గత రెండు సంవత్సరాల క్రితం బాధితురాలు ఖానాపూర్ వద్దగల గంగనదికి వెళ్ళినపుడు శేఖర్ అనే వ్యక్తి తన సెల్ ఫోన్లో వీడియోలు తీసి




ఆమె భర్తకు వాట్సాప్లో పంపి పరువు తీస్తున్నారని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, సీఐ కేసు నమోదు చేసి శేఖర్ అనే వ్యక్తిని రిమాండ్ పంపినట్లు తెలిపారు. మరొక కేసులో రత్నం అక్షయ అనే వ్యక్తి మహిళను మాయమాటలు చెప్పి మోసం చేసిండని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయగా కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

## కార్మికుల ఆరోగ్యానికి బిఎంఎస్ బలమైన డిమాండ్

**జైపూర్, ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం బిఎంఎస్ తక్షణ చర్యలు కోరింది. ప్లాంట్ పరిధిలో ఈఎస్ఐ డిస్పెన్సరీ, హాస్పిటల్ ఏర్పాటు కోసం అవసరమైన భూమి కేటాయించాలని పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్న కేశవుల చిరంజీవికి బిఎంఎస్ నాయకులు బుధవారం మెమోరాండం అందించారు. అనంతరం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, "కార్మికుల దీర్ఘకాల పోరాటం ఫలితంగా జైపూర్ పవర్ ప్లాంట్లో ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరైంది. ఇప్పుడు యాజమాన్యం యుద్ధప్రాతిపదికన భూమి కేటాయించి, తక్షణమే నిర్మాణం ప్రారంభించి కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలి" అని డిమాండ్ చేశారు.బిఎంఎస్ విజ్ఞప్తిని యాజమాన్యం సానుకూలంగా స్వీకరించి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. వేలాది మంది కార్మికులు, ప్రభావిత గ్రామాల ప్రజల కోసం మెరుగైన వైద్య సేవలు అందించడం తమ కర్తవ్యమని యూనియన్ నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, నాయకులు వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, కళ్యాణపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సోనపల్లిగూడలో వైద్య శిబిరం

**సిరికొండ, ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని సోన్ పల్లి, సోన్ పల్లిగూడ గ్రామాల్లో మంగళవారం నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారని వైద్య సిబ్బంది తెలిపారు. వర్షాకాలంలో మలేరియా,



డెంగ్యూ, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు విస్తరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. గ్రామస్తులు శిబిరానికి హాజరై వైద్యులను సంప్రదించి చికిత్స పొందారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, సమయానికి వైద్యులను సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. హెల్త్ అసిస్టెంట్ గంగారాం, వైద్య సిబ్బంది జరుబాయి, సుశీల, మహేష్, కౌసల్య, సూర్యజల, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వరధతో రైతు ఆగం
### - నీట మునిగిన పంటలు
### - వర్షం మిగిల్చిన విషాదం

**పెంచికల్పేట్ ,ఆగస్టు20,సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలో సుమారు 1300 వందల ఎకరాల నష్టం ఏ ఓ మనీషా పెంచికల్పేట్ మండలం లోని పలు గ్రామాల లో అధిక వరద వల్ల రైతు ఆగం అయింగ్రు మండలం లోని పెద్ద వాగు, ప్రాణహిత, ఉచ్చమల్ల వాగు, బొక్కి వాగు పరివాహక ప్రాంతంలలోని గ్రామాలలో అన్నీ చోట్ల పత్తి కంది నీట మునిగి రైతు కన్నీరు మున్నీరు అవుతున్నారు దేని పై మండల వ్యవసాయ అధికారి మనీష గత మూడు రోజులుగా పరిశీలించి వారి మేరకు సుమారు 1300 వందల ఎకరాలు నష్ట పోయినట్టు ఆ సమాచారాన్ని ఉన్నత అధికారుకు అందచేసినట్టు తెలిపారు



## సత్యనారాయణ వ్రతం

**మామడ,ఆగస్టు20,సూర్య మేజర్ న్యూస్ :** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మామడ మండలంలోని పొన్కల్ కొత్త చెరువులో బుధవారం



గ్రామభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం చేశారు. వరద పాయసాన్ని చెరువులో కలిపారు.అనంతరం గ్రామస్థులకు అన్నదానం చేపట్టారు. ఇందులో గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ పారిశ్రామికవేత్త

**సారంగాపూర్,ఆగస్టు 21,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ అడెల్లి ఆలయ చైర్మెన్ నర్సాగౌడ్ కుమారుడు సుధాకర్ గౌడ్ (39) ఇటీవల ఓ ఘర్షణలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త మురళీధర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.వీరి వెంట మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,నారాయణ రెడ్డి, అడెల్లి పోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
గురువారం 21 ఆగష్టు 2025

విలేఖరి మనుమడికి ఆశీర్వాదాలు అందించిన

## రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ సభ్యులు

**కాగజ్నగర్, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ సలహాదారుడు గంగారాం,(హెచ్.ఆర్.సి)జిల్లా కమిటీ మెంబర్ మనుమడి నామకరణ



మహోత్సవంలో పాల్గొన్న రిజిస్టర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రతన్ కుమార్, గౌరవ అధ్యక్షులు వడ్లాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్ ,సిద్దార్థ తదితరులు ఈ వేడుకలో పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించి తమ ఆశీస్సులు అందించారు.

బాధిత కుటుంబాన్ని

## పరామర్శించిన ప్రముఖ నాయకులు

**సారంగాపూర్,ఆగస్టు 21,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రానికి చెందిన సుధాకర్ గౌడ్ ఇటీవల మరణించడంతో సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు మాజీ జెడ్పీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, పరామర్శించారు.సుధాకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని,బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట విలాస్, చంద్ర ప్రకాష్ గౌడ్, మహేష్ రెడ్డి, వీరయ్య, భీమ లింగం, శేఖర్ గౌడ్,భూమన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా మాజీ ప్రధానమంత్రి

## స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 జయంతివేడుకలు

**నేరడిగొండ ఆగస్టు 20. సూర్య మేజర్ న్యూస్**

మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆడ గజేందర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి



పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ముందు చూపు వలన భారతదేశం ఆర్థిక సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని అన్నారు. అలాగే స్థానిక సంస్థ లో మహిళలకు 33% రిజర్వేషన్లు యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ ఆయంలోని తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంతరావు, మాజీ సర్పంచ్ ఆడే జనార్దన్, మాజీ సర్పంచ్ ఆత్రం నగేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, జాదవ్ కపిల్, ఆత్మ డైరెక్టర్ లు కుంట శంకర్, సింగారావు స్వామి, ఎండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అధికారుల పొలం బాట

**లక్షెట్టిపేట, ఆగష్టు 20, సూర్య మేజర్ న్యూస్ :**

రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ సరి చేయడం ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు మరియు లూస్ లైన్స్ సరిచేశారు. ఈ సందర్భంగా ఏ ఈ గణేష్ మాట్లాడుతూ.. రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి రవి కుమార్ (ఎల్ ఐ), ఎం సతీష్ (ఎల్ ఎం) స్థానిక విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని

**- ఏసిపి వెంకటేశ్వర్లు**



**జైపూర్ ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం బుధవారం జైపూర్ ఏసిపి కార్యాలయంలో నిర్వహించారు.అనంతరం ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..వినాయక మండపాల ఏర్పాట్ల కోసం తప్పనిసరిగా పోలీస్‌శాఖ అనుమతి అవసరమని చెప్పారు.విగ్రహాల ఏర్పాటు నిమజ్జనం వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులు విగ్రహం ఎత్తు మండప స్థలం కమిటీ సభ్యుల పేర్లు ఫోన్ నెంబర్లు భోజనం తేదీ వాహన వివరాలు సహాయ పూర్తి సమాచారం అందాల్సి ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ నమోదు లేని వారు సమీపం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఏసిపి సూచించారు.ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో నైనా 24 గంటలు అప్రమత్తంగా ఉన్న పోలీస్ యంత్రాన్ని డయల్ 100 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్, ఎమ్మార్వో వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, భీమారం ఎస్సై శ్వేత, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీరాంపూర్ లోని కృష్ణ కాలనీ శ్రీనందీశ్వర గణేష్ మండలికి చెందిన సభ్యులు రాగిడి రాజు, కడారి మల్లయ్య, రామగిరి వినోద్, కొండ్ర సతీష్, సింగని వీరస్వామి, ముస్లిం సోదరులు శ్రీరాంపూర్‌లోని కృష్ణ కాలనీకి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి నాసర్, వివిధ వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

**- ఎంపీడీఓ కె. సరోజ**

**లక్షెట్టిపేట, ఆగష్టు 20, సూర్య మేజర్ న్యూస్:**

గ్రామాల్లో పారిశుద్య నిర్వహణపై శ్రద్ద వహించాలని ఎంపీడీఓ సరోజ అన్నారు. బుధవారం మండలం లోని జెండావెంకటాపూర్, బలరావుపేట గ్రామాలను సందర్శించారు. జెండా వెంకటాపూర్ లో రోడ్డు మీద గేదెలను కట్టివేయడంతో పారిశుద్యంలోపించి ప్రజలకు వ్యాధులు సంక్రమించే



అవకాశం ఉన్నదని రోడ్డు మీద పశువులను కట్టేస్తే ఫైన్ వేయాలని సెక్రటరీకి సూచించారు. హెల్త్ సబ్ సెంటర్ ను సందర్శించి మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మంగళ, శుక్రవారంలలో డ్రై డే నిర్వహించాలని పంచాయతీ,వైద్య సిబ్బందిని ఆదేశించారు. బలరావుపేటలో ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి మధ్యాహ్నభోజనం లో మెనూ పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని,కిచెన్ షెడ్, వంటసామాగ్రి ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని మధ్యాహ్నభోజనం నిర్వాహకులను



ఆదేశించారు. అంగన్వాడీ పిల్లలకు ఉదయం 10 గంటలలోపు గుడ్డు అందించాలని అన్నారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ ఆక్టివిటీస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎంపీడీఓ వెంట పంచాయతీ సెక్రటరీ మంచికట్ల హరికృష్ణ, హెడ్ మాస్టర్ ఇంద్ర మల్లేష్, సమీక్ష సమావేశంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపిఓ వేణు గోపాల్,పంచాయతీ సెక్రెటరీస్, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## ఉరివేసుకొని ఒకరి మృతి

**నేరడిగొండ ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పోతగంటి లక్ష్మన్న అనేవ్యక్తి అతను చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి ఇంట్లో ఉన్నప్పానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డడు. భార్య సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘనంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ

## 81వ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 20, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి మహనీయుడి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పల్లె



రాజు మాట్లాడుతూ.. భారతదేశ%శీ% ఆధునీకరణ వైపుగా మళ్ళించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ ఆయన హయాంలో ఐటీ సెక్టార్, యువతకు ఓటు హక్కును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు మర్చి ప్రజాస్వామ్యం లో భాగం చేసారని, టెలికామ్, విద్య, వ్యవసాయ రంగాలలో విప్లవత్మక మార్పులకు రాజీవ్ గాంధీ ఆద్యుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిపిసిసి సభ్యులు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ విద్యారంగంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చారని, ఎమ్మెల్యేలు ఎంపీలు ఒక పార్టీ నుండి మరో పార్టీలోకి చేరకుండా ప్రజస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో పార్టీ ఫిరాయింపుల చట్టం తీసుకువచ్చారని, దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈరోజు ఆయన అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రైతులకు పేదవారికి అండగా ఉంటుంటే కక్షపూరితంగా బిజెపి కేంద్రం రైతులకు ఇవ్వాల్సిన రాష్ట్రానికి రావలసిన వాటా అయిన ఎనిమిది లక్షల టన్నుల యూరియా బదులు నాలుగు



లక్షల మాత్రమే పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. గత రెండు వారాల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగము అలెర్ట్ ఉండి మునిసిపల్ సిబ్బందితో మున్సిపాలిటీలో ఉన్న కాల్వర్టులు, కాలువలు, నీటినిల్వ ప్రదేశాలు, ముంపు ప్రాంతాలకు తక్షణ రక్షణ చర్యలను చేపట్టినట్లుగా ఈ సందర్భంగా గుర్తు చేసారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెండవ వార్డ్ బింగి లత కి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జంగం కళ, గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, బత్తుల వేణు, బుడిగే శ్రీను, బొద్దుల ప్రేంసాగర్, కట్ల రమేష్, నేరెళ్ల చంద్రయ్య, జోగులా వెంకటేశ్వర్లు, బోనగిరి రవీందర్, ములుపోజు భాస్కర్, బత్తుల శ్రీనివాస్, రామకృష్ణ,రామ్ సాయి, పందిరి లింగయ్య, బింగి రమేష్,మల్లేష్,కనుకుంట్ల కనకయ్య,మహిళ నాయకురాలు శారద, కమల,లత తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
గురువారం 21 ఆగష్టు 2025

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

**లక్షెట్టిపేట, ఆగష్టు 20, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఐ ఈ ఆర్ సి కేంద్రం ,ప్రాథమిక పాఠశాల బస్టాండ్ లను జిల్లా విద్యాధికారి మంచిర్యాల యాదయ్య



బుధవారం సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని రికార్డుల పరిశీలన, మధ్యాహ్న భోజనమును , భవిత కేంద్రంలో వసతులను, రికార్డులను, బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి చౌదరి, మండల విద్యాధికారి శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కే శ్రీనివాస్ ఐఆర్పీలు రమేష్ ,శంకర్ సిఆర్పిలు సురేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ వాసి కీర్తి.మహేందర్ కు డాక్టరేట్

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు చెందిన కీర్తి మహేందర్ కు పొలిటికల్ సైన్స్ విభాగంలో "పొలిటికల్ మొబిలైజేషన్ అండ్ లీడర్ షిప్ ఆఫ్ ఓబీసి ఇన్ తెలంగాణ " అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్నారు. మంగళవారం రోజు




ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ అడిటోరియంలో జరిగిన 84 వ స్నాతకోత్సవంలో చాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ప్రత్యేక అతిథి,ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ , ఓయూ వైస్ ఛాన్సర్ కుమార్ మొగుళం చేతుల మీదుగా పీ హెచ్ డి డిగ్రీ ని అందుకున్నారు. పిహెచ్డి సాధించిన ఈయనకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్బంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి విద్య, .టెలికం,రక్షణ, వాణిజ్య, సంస్కరణలు ప్రవేశ పెట్టారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, తాజా మాజీ మున్సిపల్



వైస్ చైర్మన్ కావాలి సంతోష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మైనార్టీ సెల్ టావున్ ప్రెసిడెంట్ షావుకత్ పాషా, నాయకులు అమానుల్ల ఖాన్ , జహీర్, మడిగేలా గంగాధర్, మాదిరే సత్యనారాయణ, తుమ్ చరణ్, నేరల్ల సత్యనారాయణ, గుగ్గిళ్ల రాజేందర్,ద్యావతి రాజేశ్వర్, మీర్జా శారు ఖాన్, అడ్వాలా శంకర్, లొకిని జూని , నయీమ్ బాయ్ ,జహీరొద్దిన్, కాటేకే రాజేందర్, అయ్యుబ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## మహోన్నతమైన నాయకుడు రాజీవ్ గాంధీ

### - మల్యాల కరుణాకర్

**గుడిహత్నూర్ ఆగస్టు 20 మేజర్ సూర్య న్యూస్:**

దేశానికి సాంకేతిక నైపుణ్యాన్ని అందించడంలో కృషిచేసి పునాదులు వేసిన నేత మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిన మహోన్నతమైన నాయకుడు, దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్నాథ్ పటేల్,యోగి,నాగోరావ్,జాకు, విష్ణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రు ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

### -బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్



**ముధోల్,ఆగస్ట్ 20,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ముధోల్ లో జరిగే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించు కోవాలని బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ముధోల్ లోని జిఎం కళ్యాణమండపంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆయన స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ మాట్లాడుతూ ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన ఆదేశించారు. ముధోల్ తాసిల్దార్ శ్రీలత మాట్లాడుతూ ముధోల్ మండల కేంద్రంలో నిర్వహించే ఉత్సవాల రూట్ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, నిమజ్జనం రోజు క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు.ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతా మనీతెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ముధోల్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సదర్శన్, ముధోల్ మాజీ ఎంపీటీసీ భూమేష్, ముధోల్ మండల బిజెపి నాయకులు కోరిపోతన్న, ముధోల్ మండల బిజెపి నాయకులు తాటివార్ రమేష్, ముధోల్ మాజీ సర్పంచ్ అనిల్,ఉప సర్పంచ్ గడ్డం సుభాష్, ముధోల్ విడిసి చైర్మన్ విట్టల్,పల్లె నాగేష్,హిందు వాహిని సభ్యులు,జీవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**భీమిని, సూర్య మేజర్ న్యూస్:**

శాంతి యుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలు జరుపు కోవాలని తాండూర్ సిఐ. ఎన్ దేవయ్య .. భీమిని ఎస్ఐ విజయ్ కుమార్ కోరారు.బు ధవారం నిర్వాహకులతో భీమిని లో ఏర్పాటు చేసిన సమా వే శం లో పలు సూచనలు చేశారు, మండపాల వద్ద భద్రత, బందోబస్తు కోసమే నిర్వాహకులు ఆన్లైన్ విధానంలో వివరాలు నమోదు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ ఆన్లైన్ విధానం ద్వారానే మండపాలకు అనుమతి మంజూరు చేస్తుందన్నారు. ఆన్లైన్ లింకును క్లిక్ చేసి అందులో దరఖాస్తుదారులు వివరాలు నమొదు చేసు కో వాలని సూచించారు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రాంతం, పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్ఠించే రోజు, నిమజ్జనం చేసే సమయం, అందుకు వాడే వాహనం వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటుచేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వాడాలన్నారు. శోభాయాత్ర సమయంలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం చేయవద్దని కోరారు.



ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే ను వాడవద్దని కోరారు. గణేష్ మండపాల్లో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ సభ్యులు అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు చూడాలన్నారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రెండు బకెట్ల నీళ్లు, రెండు ఇసుక బస్తాలు, యాంటీ ఫైర్ ఎక్విప్మెంట్స్ తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకొని తనిఖీకి వచ్చే పోలీసు అధికారులకు సహకరించాలన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## వినాయక చవితి ముగిసేవరకు డీజే కు అనుమతి లేదు

### డీజే నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 20, సూర్య మేజర్ న్యూస్**

ఈ నెలలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని వినాయకుడి ప్రతిస్టాపణ చేసిన రోజు నుండి నిమజ్జనం పూర్తి అయ్యేవరకు భక్తులందరు శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని పట్టణ



ప్రజలకు ఎస్సై జి.రాజశేఖర్ విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై పట్టణంలో గల (డీజే ) నిర్వహకులకు పోలీస్ స్టేషన్ లో అవగహన కార్యక్రమం చేపట్టి వారందరితో మాట్లాడి, వినాయక చవితి పండగకు మండపాల వద్ద, నిమజ్జన సమయంలో ఊరేగింపులో డీజే అనుమతి లేదని, కావున,వినాయక మండపం లేదా నిమజ్జన ఊరేగింపులో ఎట్టిపరిస్థితుల్లో డీజే ను పెట్టవద్దని అందరికి తెలిపారు. ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమించి డీజే లు పెట్టినట్లయితే వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు.